# కాలేయ సమస్యలకు పరిష్కారం

## మియాట్ ఎండీ మోహన్‌దాస్




మోహన్‌దాస్, మల్లికా మోహన్‌దాస్, కె.వెంకటేశ్, ఆర్ముగం, ఎస్.వి.వెంకటేశన్ తదితరులు

**ఈనాడు, చెన్నై:** కాలేయ, క్లోమ సంబంధితమైన క్లిష్ట సమస్యల పరిష్కారానికి తమ ఆసుపత్రిలోని హెపటో బైలియరీ విభాగం విశేష కృషి చేస్తోందని మియాట్ ఆసుపత్రుల ఎండీ మోహన్‌దాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాలేయ సమస్యలతో తీవ్రంగా బాధపడుతూ ఇతర ఆసుపత్రుల సూచన మేరకు మియాట్‌లో చేరిన ముగ్గురు రోగులకు శస్త్రచికిత్స ద్వారా సాంత్వన కలిగించామన్నారు. విరుదాచలానికి చెందిన ఎస్.వి.వెంకటేశన్(40) మాట్లాడుతూ తాను ఓ ప్రైవేటు ఏజెన్సీలో పనిచేస్తున్నానని ఇటీవల అనారోగ్యం బారిన పడటంతో చెన్నై వచ్చానన్నారు. ఇక్కడ జరిపిన పరీక్షల్లో కాలేయం పక్కన పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించి శస్త్రచికిత్స ద్వారా తొలగించారన్నారు. కన్యాకుమారికి చెందిన ఆర్ముగం(56) వ్యాపారి. 20 ఏళ్లుగా మధుమేహంతో బాధపడుతున్నారు. బరువు తగ్గటంతో స్థానికంగా ఆసుపత్రికి వెళ్లి పరీక్షల్లు చేయించుకున్నారు. కాలేయానికి కేన్సర్ సోకినట్లు, కొంతభాగం దెబ్బతిన్నట్లు కూడా ఉన్నట్లు వెల్లడైంది. ఆరు నెలల కిందట మియాట్‌కు వచ్చారు. తొలుత కేన్సర్‌ను నయం చేసి అనంతరం దాతల నుంచి కాలేయం సేకరించి అమర్చారు. చెన్నైలోని సచివాలయ ఉద్యోగి కె.వెంకటేశ్(47) మాట్లాడుతూ తనకు ఇటీవల కడుపులో విపరీతమైన నొప్పి వచ్చిందని సమీప ఆసుపత్రికి వెళ్లి రక్తపరీక్షలు, సీటీ స్కాన్ చేయించుకున్నానన్నారు. కాలేయం పక్కన పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించారన్నారు. మియాట్ వైద్యులు దానిని విజయవంతంగా తొలగించారన్నారు. సమావేశంలో ఆసుపత్రుల ఛైర్మన్ మల్లికా మోహన్‌దాస్, హెపటో బైలియరీ విభాగ వైద్యులు పారి, అజిత్ తదితరులు పాల్గొన్నారు.